పంచాయతీరాజ్ ఏఈగా జ్ఞానేశ్వర్

కథలాపూర్, మే 29: మండల పంచాయతీరాజ్ ఏఈగా వేముల జ్ఞానేశ్వర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి పరిచయం చేసుకున్నారు.

విత్తనాలు పంపిణీ చేయాలి

మెట్‌పల్లి రూరల్, మే 29: రైతులకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయాలని ఎంపీపీ మారు సాయిరెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విత్తనాల కోసం రైతులు గంటల తరబడి ఆగ్రోస్, డీసీఎంఎస్ కార్యాలయాల వద్ద క్యూలో నిల్చొగా, కొంతమందికే పంపిణీ చేయడం బాధాకరమన్నారు. సరిపడా విత్తనాలు తెప్పించి రైతులకు పంపిణీ చేయాలని కోరారు.

బీరన్న ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

రాయికల్, మే 29: కురుమపల్లి గ్రామంలో బీరన్న బోనాల జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజలింగం, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి-వెంకటేశ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బర్కం మల్లేశ్, కౌన్సిలర్ గంగమల్లు, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు కుంతి గంగాధర్, ఏనుగు గంగమల్లు, ఆది అంజయ్య, పుల్ల ఆశాలు, గంగమల్లు, కొమురయ్య, పుల్ల కొమురయ్య, రత్నాకర్ రావు, మహేశ్, గుంటి రవి, వేణు, శ్రీనివాస్, గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఒకరు డిబార్

జగిత్యాల, మే 29: జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా బుధవారం ఉదయం ప్రథమ సంవత్సరం విద్యార్థులు 2450 మందికి గానూ 2367 మంది, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరంలో 845 మందికి గానూ 814 మంది హాజరైనట్లు పరీక్షల కన్వీనర్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కోరుట్ల బాలికల జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడగా డిబార్ చేసినట్లు పేర్కొన్నారు.

ఎల్లమ్మ పట్నాలు

వెల్గటూర్, మే 29: ఎండపల్లి మండలం గుల్లకోటలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఎల్లమ్మ పట్నాలు బుధవారం ముగిశాయి. ఆలయంలో అమ్మవారికి గౌడ కులస్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సత్తయ్య, తిరుపతి, నరేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అన్నదాతలు ఆందోళన చెందవద్దు

- సరిపడా విత్తనాలున్నయి
- జిల్లా వ్యవసాయాధికారి వాణి
- సారంగాపూర్ సహకార సంఘం సందర్శన

సారంగాపూర్ సహకార సంఘంలో విత్తనాలు, ఎరువులను పరిశీలిస్తున్న డీఏవో వాణి

సారంగాపూర్, మే 29: వానకాలం సీజన్‌లో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అన్నదాతలు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి బీ వాణి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయాన్ని ఆమె సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రైతులకు అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 7,805 క్వింటాళ్ల జీలుగ రాగా, ఇప్పటి వరకు 6,200క్వింటాళ్లు విక్రయించామని, జనుము 1,150 క్వింటాళ్లు రాగా, 2,560 క్వింటాళ్లు విక్రయించినట్లు తెలిపారు. 40వేల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం కాగా, 12వేల ప్యాకెట్లు వచ్చాయన్నారు. యూరియా 17,252 మెట్రిక్ టన్నులు, డీఏపీ 1,438 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 7,178 మెట్రిక్ టన్నులు, పోటాష్ 2,242 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడానికి అందుబాటులో ఉన్నాయన్నారు. ఇక్కడ సహకార సంఘ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్, ఏవో తిరుపతినాయక్, ఏఈవో వెంకటేశ్, సిబ్బంది భూమేశ్, శివ, వరుణ్ తదితరులు ఉన్నారు.

విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

బీర్‌పూర్ మండలంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయాధికారి వాణి తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమున్న రైతులు సహకార సంఘ కార్యాలయాల్లో తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏవో అనూష, ఏఈవోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని విత్తనాల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ, పోలీస్‌శాఖ అధికారులు

ఇబ్రహీంపట్నం: గోధూర్‌లోని ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి దీపిక, ఎస్ఐ అనిల్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

పెగడపల్లి/గొల్లపల్లి/ఇబ్రహీంపట్నం, మే 29: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం ఏవో వినీల, ఏఎస్ఐ సత్తయ్య తనిఖీలు చేపట్టారు. స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదు తీసుకొని, పంట కోత అయ్యే వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ, పోలీస్ సిబ్బంది నవీద్, మల్లేశం, పవన్, సంపత్‌గౌడ్ పాల్గొన్నారు. గొల్లపల్లిలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో వ్యవసాయాధికారిణి కరుణ, ఎస్ఐ సతీశ్ తనిఖీలు చేసి, రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని సూచించారు. ఇబ్రహీంపట్నంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి దీపిక, ఎస్ఐ అనిల్ తనిఖీలు చేపట్టారు. వారి వెంట వ్యవసాయాధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

సాగునీటి రంగానికి ప్రాధాన్యం

కథలాపూర్, మే 29: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగానికి తొలి ప్రాధాన్యతనిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాయంలో బుధవారం ఎంపీపీ జవ్వాజి రేవతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. తాండ్రాల, గంభీర్‌పూర్ గ్రామాల్లో ఒక్కో రైతు ఆధార్ కార్డును పలువురికి అనుసంధానం చేయడంతో వారికి రైతుబీమా వర్తించని పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతుబంధు నగదు రావడం లేదన్నారు. తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా చర్చించి తప్పులను సరిచేయాలన్నారు. రైతులు కోరిన విత్తనాలు డీలర్లు ఇచ్చేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. వానకాలం ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువుల్లో మట్టిని రైతులు పొలాల్లో పోసుకుంటే అధికారులు సహకరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో సగం మందికి పని కల్పించకపోవడానికి కారణం ఏంటని ఏపీవో రాజేందర్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, వైస్ ఎంపీపీ గంధ్ర కిరణ్‌రావు, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ ముంతాజి బొద్దీన్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, కొండ ఆంజనేయులు, పులి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

హనుమాన్ పెద్ద జయంతికి సర్వం సిద్ధం

- నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
- తరలిరానున్న లక్షలాది మంది భక్తులు

కొండగట్టు అంజన్న ఆలయంలో అంకురార్పణ పూజలు చేస్తున్న అర్చకులు

మల్యాల, మే 29: కొండగట్టు అంజన్న ఆలయంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం యాగశాల శుద్ధి చేసి అఖండ దీపాన్ని వెలిగించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. కాగా, హనుమాన్ పెద్ద జయంతిని పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి భద్రాచలం సీతారామచంద్ర స్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాల నుంచి పట్టు వస్త్రాలను కానుకగా పంపిస్తారు. హనుమాన్ జయంతికి రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి లక్షలాది మంది దీక్షాపరులు కాలినడక, ఇతర మార్గాల్లో కొండగట్టుకు తరలివస్తారు. భక్తుల కోసం 2.50 లక్షల లడ్డూలను తయారు చేసి సిద్ధంగా ఉంచారు. లడ్డూలు సరిపోకపోతే వెంటనే తయారు చేసేందుకు అదనపు సిబ్బందిని సైతం ఉంచినట్లు ప్రసాద తయారీ కేంద్రం ఇన్‌చార్జులు వైరాగ్యం అంజయ్య, రాజేశ్వర్‌రావు తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా పులిహోరను అప్పటికప్పుడే తయారు చేసి అందిస్తామని చెప్పారు. అలాగే, ఉత్సవాలకు ఎస్పీ సన్‌ప్రీతిసింగ్ నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను డీఎస్పీ రఘుచందర్ పర్యవేక్షిస్తున్నారు. ఆలయంతో పాటు పరిసరాల్లో 113 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీస్ ఔట్ పోస్టులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. ఆలయంలో, పోలీస్ ఔట్ పోస్టు వద్ద డీవీఆర్‌లను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ద్వారా ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తూ, భక్తులకు ఇబ్బంది తలెత్తితే క్షణాల్లో పరిష్కరించే విధంగా చర్యలు ఏర్పాట్లు చేశారు.

భక్తులకు సౌకర్యాలు

- గుట్ట మీదికి వచ్చే భక్తుల కోసం టికెట్ విక్రయ కేంద్రాలు, కేశఖండనం, మాల విరమణ, లడ్డూ, పులిహోర విక్రయ కేంద్రాల వద్ద క్యూ లైన్లు, బారికేడ్లను నిర్మించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనానికి సైతం ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.
- 20 ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్డుపై 7, నాచుపల్లి జేఎన్టీయూ మార్గంలో 4, వై జంక్షన్ నుంచి ప్రధాన ఆలయం వరకు 8 చలివేంద్రాలు, ఘాట్ రోడ్డుపై 3, జేఎన్టీయూ మార్గంలో నిర్మించిన 3 ఆర్‌సీసీ నీటి కుండీల్లో సైతం నీటిని నింపుతున్నారు.
- గుట్టపై ఉన్న ఐదు సులబ్ కాంప్లెక్స్‌లతో పాటు దీక్షా విరమణ మండపం వెనక, గుట్టపై మెట్ల దారి సమీపంలో, ఘాట్ రోడ్డుకు ఇరువైపులా, నాచుపల్లి మార్గంలో 58 తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించారు.
- ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు జగిత్యాల డీపీవో అదనపు సిబ్బందిని సమకూర్చారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ, జగిత్యాల మున్సిపల్ శానిటేషన్ ఉద్యోగులు పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు.
- గుట్ట మీద, వాహన పూజల షెడ్డు, వైజంక్షన్ వద్ద, గుట్ట కింద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. మందులు సిద్ధంగా ఉంచారు.
- భక్తులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కౌంటర్ ఏర్పాటు చేశారు.
- నూతన పుష్కరిణి వద్ద మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకంగా గదులను నిర్మించారు.

భక్తులకు మెరుగైన సేవలందిస్తాం

కొండగట్టులో గురువారం నుంచి నిర్వహించే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినం. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నం. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ దివాకర ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయడంతో భక్తులకు మెరుగైన సేవలందిస్తాం.

-చంద్రశేఖర్, ఆలయ ఈవో

జయంత్యుత్సవాల ఏర్పాట్ల పరిశీలన

ఆలయ ఆవరణలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్‌జేసీ రామకృష్ణ, ఈవో చంద్రశేఖర్

మల్యాల, మే 29: కొండగట్టులో ఈనెల 30 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహించే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయశాఖ ఆర్‌జేసీ, వేములవాడ దేవస్థానం ఇన్‌చార్జి ఈవో రామకృష్ణ, సికింద్రాబాద్ గణేశ్ టెంపుల్ అసిస్టెంట్ కమిషనర్ వినోద్ బుధవారం ఆలయ ఈవో చంద్రశేఖర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాల విరమణ మండపం, కేశఖండనం, హోమమండపం, ఇరుముడుల సమర్పణ, లడ్డు ప్రసాదాల తయారీ కేంద్రం, విక్రయ శాలలను పరిశీలించారు. వారి వెంట ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకుడు సునీల్, సిబ్బంది సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రావు తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి

పెగడపల్లి, మే 29: మండలంలో బుధవారం ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. మూడు సహకార సంఘాలు, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 31 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.34 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేశారు. సుమారు రూ.65 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

జగిత్యాల టౌన్, మే 29: రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను సాగు చేస్తే అధిక లాభాలను పొందవచ్చని పొలాస వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ భారతి నారాయణ్‌భట్ సూచించారు. జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస వ్యవసాయ కళాశాలలో షెడ్యూల్డ్ కులాల రైతులకు మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకంపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ భారతి నారాయణ్‌భట్ మాట్లాడుతూ, పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. పట్టు పురుగుల పెంపకంపై దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్, ప్రొఫెసర్ రత్నాకర్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ ఎస్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్/వెల్గటూర్, మే 29: విత్తనాలు కొనే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి అనూష సూచించారు. బీర్‌పూర్ మండలం తుంగూర్, చిత్రవేణి గూడెం గ్రామాల్లో బుధవారం విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పంటల సాగుపై రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో అనూష మాట్లాడుతూ, లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు. ఎండపల్లి మండలం గొడిసెలపేట క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు ఏఈవో వినోద అవగాహన కల్పించారు. కార్యదర్శులు అర్చన, రమేశ్, నందులాల్, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల: శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

కోరుట్ల, మే 29: పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోటి నవదుర్గా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితంగా వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. వైద్యులు 180 మందిని పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ అల్లాడి శోభాప్రవీణ్, క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్-రమ్య, కార్యదర్శి కుందారపు మహేందర్-ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని కృష్ణప్రసాద్-రాధిక, వైద్యులు దిలీప్‌రావు, అనూప్‌రావు, స్వీతి, రేగొండ రాజేశ్, ప్రియాంక, గంధ్ర అన్వేష్, శృతి, ఒడ్నాల నరేశ్, క్లబ్ ప్రతినిధులు ఆడెపు మధు, కమల, ఉషాకిరణ్, రజినీ, శ్రీనివాసన్, ప్రవీణ్‌కుమార్, సురేశ్‌బాబు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, మే 29: మోతె గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయ కో-ఆర్డినేటర్ స్వర్ణలత పర్యవేక్షించారు. వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు టీవీ సూర్యం, రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ చైర్మన్ కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రావు, జిల్లా మహిళా సాధికారత బృందం అశ్విని, గౌతమి, సఖీ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అన్యాయం చేస్తున్న మోడీ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, మే 29: ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాని హోదాలో సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మోడీ మాట్లాడుతున్నారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను తొలగించారని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో అందరికీ అవకాశం కల్పిస్తామన్నారు. కోర్టు తీర్పునకు అనుగుణంగానే అయోధ్యలో రామ మందిరం నిర్మించినట్లు తెలిపారు. ఇది ఎవరికీ ఘనత కాదని స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజంగి నందయ్య, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు చేయడం సరికాదు

జగిత్యాల, మే 29: మున్నూరు కాపుల మనోభావాలను దెబ్బతీసేలా రాష్ట్ర, జిల్లా సంఘంతో సంబంధంలేని వారు మాట్లాడడం సరికాదని జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షుల ఆమోదంతో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కానీ, జిల్లా కేంద్రంలో కొందరు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

ఇబ్రహీంపట్నం, మే 29: వర్షకొండ జడ్పీ హైస్కూల్‌లో బుధవారం పూర్వ విద్యార్థుల (1999-2000లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని రోజంతా సంబురంగా గడిపారు. సాయంత్రం వేళలో సామూహిక భోజనాలు చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మురళీకృష్ణ, వరప్రసాద్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, వెంకట్, నర్సయ్య, వెంకటరమణను సన్మానించారు.

రైతులకు జీలుగ విత్తనాలు అందించాలి

మల్లాపూర్, మే 29: మల్లాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సరిపడా జీలుగ విత్తనాలు అందించాలని తహసీల్దార్ వీర్‌సింగ్‌కు బుధవారం మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో జీలుగ విత్తనాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. ఆయన రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు డబ్బ రమేశ్, తదితరులున్నారు.

ఉపాధిహామీ కూలీల నిరసన

మేడిపల్లి, మే 29: మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం ఎదుట మాచాపూర్ గ్రామానికి చెందిన 40 మంది ఉపాధి హామీ కూలీలు బుధవారం నిరసన తెలిపారు. చేసిన పనికి కూలి తక్కువగా వస్తున్నదని, డబ్బులు సకాలంలో బ్యాంక్ ఖాతాలో జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఈజీఎస్ సిబ్బంది తెలుపడంతో ఆందోళన విరమించారు.

ధర్మపురి క్షేత్రంలో రద్దీ

ధర్మపురి, మే 29: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ నెలకొంది. క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరిలో స్నానాలు ఆచరించి సంకల్పాది పూజలు జరిపించారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ పర్యవేక్షణలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ శర్మ

రామకృష్ణ శర్మ

కోరుట్ల, మే 29: పట్టణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా పాలెపు రామకృష్ణశర్మ ఎన్నికైనట్లు సంఘం ఎన్నికల పరిశీలకుడు బ్రహ్మన్నగారి శంకరశర్మ, నేరేళ్ల రామకృష్ణ శాస్త్రి, తత్వాది రాజేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన సంఘం ప్రతినిధులకు రామకృష్ణ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం అందజేత

కోరుట్ల రూరల్, మే 29: చిన్నమెట్‌పల్లిలో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం ఎంపీపీ తోట నారాయణ రూ. 25 వేల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ కయ్యూం, నాయకులు గంగారెడ్డి, మారుతి, సత్యం, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మల్లాపూర్, మే 29: నడికుడ గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన దీపక్ (32) కొద్దిరోజులుగా మండలంలో పెయింటర్‌గా పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నడికుడలో కారు ఢీ కొట్టగా తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మెట్‌పల్లి సీఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ లచ్చయ్య ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీపక్ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గంగమ్మ తల్లి బోనాలకు ఎమ్మెల్యే హాజరు

గంగపుత్ర సంఘం సభ్యులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, మే 29: జిల్లా కేంద్రంలోని వాణీనగర్, బీట్‌బజార్, పురాణి పేట గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ఉప్పరిపేట, పెద్ద చెరువు వద్ద గంగమ్మ తల్లి బోనాల జాతర నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, ఎఫ్‌సీఎస్ చైర్మన్ అంజయ్య, డైరెక్టర్ పవన్, నాయకులు గంగారం, రాజన్న, దామోదర్ రావు, ఆనంద్‌రావు, చందాపృథ్వీ, ప్రవీణ్ రావు, శంకర్, రాజేశ్వరరావు, రాజేశ్, డాన్ శ్రీను, క్రాంతి, కోటేశ్వరరావు, తరుణ్, గంగపుత